మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 17 నవంబరు 2023 పేజీలు 8

# కన్నీరు పెట్టినా కనికరించలే



కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొండా మణెమ్మ

- పెద్దలకు లేని నిబద్ధత మనకెందుకు
- దోపిడి దౌర్జన్యాలకు ఎదురొడ్డుదాం
- ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం
- వారు చెప్పలేదు వీరు పిలువలేదు
- బిజెపిలో భిన్న స్వరాలు

అన్యాయాలు, అధికార పార్టీ దౌర్జన్యాలు, దోపిడి, భూ అక్రమణలు ఎదిరిస్తూ అధికారపార్టీ బాధితులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ఇతర ప్రాంతాలకన్నా మెరుగ్గా నిర్వహిస్తే ఎలాంటి గుర్తింపు లేకుండా డ్రెస్‌తప్ప అడ్రస్‌లేని జనసేనకు నాగర్‌కర్నూల్ అసెంబ్లీ టిక్కెట్టు కట్టబెట్టడంపట్ల బిజెపి శ్రేణులు రగిలి పోతున్నాయి. క్షేత్రస్థాయిలో చేసిన పోరాటాలగురించి తెల్సినా ఆయా కార్యక్రమాలలో పార్టీ పెద్దలు పాల్గొన్న విషయం మరిచి పోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జనసేన బిజెపి పొత్తు చర్చల దశలో ఉండగానే తమ మనోభావాలను వెల్లడించడం జరిగింది. జనసేనకు టిక్కెట్టు కెటాయింపు విషయం దాదాపు ఖరారయినట్లు తెల్సి జిల్లా బిజెపి కార్యాలయంలో నేతలు కార్యకర్తలు అందరూ సమావేశమై కంటతడిపెట్టుకుని పార్టీ శ్రేణులకు చివరి ఆశగా విజ్ఞప్తి చేశారు. ఆశలు చంపుకోలేక నామినేషన్ల చివరి వరకూ బరిలో ఉండి నా పార్టీ పెద్దలు కనికరించకపోవడం కనీసం జనసేనకు కెటియించాం నామినేషన్లరోజు ఆపార్టీతో కల్సి వెల్లండని చెప్పాలన్న కనీస బాధ్యత ఉందన్న విషయం కూడా పార్టీ పెద్దలు పాటించకపోవడంపట్ల నాగర్‌కర్నూల్‌నియోజక వర్గంలో బిజెపి శ్రేణులు మధనపడ్తున్నాయి.పార్టీ పెద్దలు తమను బొంత పురుగుల్లా తీసి వేశారంటూ ఆగ్రహంతో ఊగిపోతున్నాయి.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

### పెద్దలకు లేని నిబద్ధత మనకెందుకు?

పార్టీ పటిష్టత, మనుగడ పట్ల పెద్దలకు లేని నిబద్ధత మనకెందుకు అన్న భావం కార్యకర్తలు అభిమానుల్లో కనిపిస్తున్నది. బిజెపిలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కొందరు పార్టీ నిర్ణయాన్ని బహిరంగంగా వ్యతిరేకించలేక పార్టీ నిర్ణయం సిరసావహించక తప్పదని అంటున్నప్పటికి కార్యకర్తల్లో మాత్రం భిన్నాభి ప్రాయాలు వినిపిస్తున్నాయి. పార్టీ టిక్కెట్టు విషయం ఓ కొలిక్కిరాగానే పార్టీకి టికెట్టు ఇవ్వడం లేదన్న విషయం స్పస్టంకాగానే బిజెపిరాష్ట్రకార్యవర్గ సభ్యుడు దిలీపా చారి ఆద్వర్యంలో సీనియర్‌నేత బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డితోపాటు ఇతర బిజెపి జిల్లా మండల బాధ్యుల సమక్షంలో బిజెపి జిల్లా కార్యాలయంలో ఓ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో ఇంతకాలం అధికారపార్టీ అవినీతి అన్యాయాలకు దోపిడీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం బూడిదలో పోసిన పన్నీరయిందని ఇప్పుడు బరిలో లేకుంటే పార్టీ నేతలేగాక కార్యకర్తలు కూడా నిరుత్సాహ పడతారని ఫలితంగా మరో ఐదేండ్ల వరకు పార్టీ నామ మాత్రంగా మిగిలిపోయే ప్రమాదం ఉందంటూ ఆవేదన వ్యక్తం చేయడమేగాక కంటతడిపెట్టడం జరిగింది. ఈ సమావేశం వీడ్కోలు సమావేశంలా మారింది. అధికారపార్టీకి చెందిన నేతకు బిజెపి పెద్దలతో ఉన్న లోపాయికారి సంబంధాలతోనే పార్టీకి టెక్కట్టు రాకుండా కుట్ర పన్నారని ఆరోపిస్తు న్నారు. ఇంతకాలం పోరాడిన పోరాటం కొనసాగింపుగా ఈ ఎన్నికల్లో అవినీతి అక్రమాలపై విమర్శల దాడికిదిగితే ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఓట్లకు గండిపడే అవకాశాలున్నందునే ఈఎన్నికల్లో టిక్కెట్టు రాకుండా అంతర్గత, బహిర్గత శత్రువులు ఆచూకి లేని జనసేనకు టిక్కెట్టు కెటాయించేలా చేశారని బిజెపి క్యాడర్ అభిప్రాయపడ్తున్నారు.



స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచినబిజెపి సీనియర్‌నేత సుధాకర్‌రెడ్డి

### ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం..

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అధికారపార్టీ అవినీతి, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఇంత కాలం చేసిన పోరును కొనసాగించేందుకే బిజెపి క్యాడర్ నిర్ణయించినట్లు తెల్సింది. ఈ క్రమంలో పార్టీలోని రెండు వర్గాలు తలోదారి ఎంచుకున్నట్లు స్పస్ట మవుతున్నది. ఈ నియోజక వర్గంలో దిలీపాచారి, కొండ మణెమ్మలు రాష్ట్రకార్యవర్గ సభ్యులున్నారు. బిజెపి టిక్కెట్టు కెటాయించన ప్పటికి చివరి ఆశగా కొండా మణెమ్మ బిజెపి పార్టీనుండి నామినేషన్ వేసింది. ఇకదిలీపా చారి వర్గానికి సంబంధించి బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. పార్టీ అదిస్టానంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో కొండామణెమ్మ తననామినేషన్ ఉపసంహరించుకోవడమేగాక టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక మరోరాష్ట్ర కార్యవర్గసభ్యులు దిలీపా చారి ప్రస్తుతానికి మౌనంగానే

2లో

# ఎన్నికల్లో చేసే ప్రతి ఖర్చును అభ్యర్థులు నమోదు చేయాలి

## - ఎన్నికల పరిశీలకులు సోమేష్ మిశ్రా

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వనపర్తి నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో జిల్లా పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, వ్యయ పరిశీలకులు రాజేందర్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తితో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా జనరల్ అబ్జర్వర్ సోమేశ్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అభ్యర్థులచే ఎన్నికల ఖర్చుల లెక్కల నిర్వహణ పద్ధతులను సూచించారు. ఎన్నికల ఖర్చులు లెక్కలు ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజులలోపు జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని సూచించారు. అభ్యర్థి నిర్వహించవలసిన ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ పార్ట్-ఏ, పార్ట్-బి, పార్ట్-సి లను వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చుల మొత్తానికి లోబడే ఉండాలన్నారు. అభ్యర్థులందరూ నిజమైన సరైన ఎన్నికల ఖర్చులను ప్రతిరోజు నమోదు చేసి, సమర్పించాలని అన్నారు. అభ్యర్థులందరికీ ఎన్నికల సంఘం తీసుకువచ్చిన సి- విజిల్ యాప్ పని తీరును వివరించారు. అదేవిధంగా ఎన్నికలలో అభ్యర్థులు ఏవైనా అనుమతులు తీసుకోవాలిసి ఉంటే సువిధ ద్వారా అన్ని రకాల ఎన్నికల అనుమతులను ఇవ్వబడతాయన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిఎస్‌టి బృందాలు 24/7 పర్యటిస్తుంటాయని, ఎక్కడైనా ఎంసీసీ నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే వాటిపై చర్యలు ఉంటాయని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసిన వారిని ప్రజలు ఆదరిస్తారు

## - ఖిలఘనపురం మండలంలో మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పని చేసిన వారిని ప్రజలు ఆదరిస్తారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఖిలఘనపుం మండలంలో మంత్రి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్ని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలు లేకుండా చేశామని చెప్పారు. సాగునీళ్లు తెచ్చాం పంటలు పండుతున్నాయని, రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరంటు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ

మిగతా 2లో



# నాణ్యత ప్రమాణాలతో ధాన్యం సేకరించాలి

## - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్‌న్యూస్:** వానాకాలం వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశంహాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులకు గురిచేస్తే అధికారులపై కఠినచర్యలు తప్పవని, తేమశాతం, నాణ్యతా ప్రమాణ పరీక్షలు, ధాన్యం సేకరించిన అనంతరం రైతులఖాతాలలో సకాలంలో డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ పరిశీలనా యంత్రాలను, ప్యాడీ క్లీనర్స్ సిద్ధం చేసుకొని, రైతులకు సరిపడ గన్నీ బ్యాగులను అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయ అధికారులు, పీపీసీ సెంటర్ ఇంఛార్జ్‌లు సక్రమంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏఈఓలు రైతు పండించిన పంటను కోనుగోలు సమయంలో రైతులకు ఇచ్చే టోకెన్‌ల ఆధారంగా ధాన్యం సేకరణ చేయాలని అన్నారు. రైతు దగ్గర నుండి ధాన్యం సేకరించిన వెంటనే మద్దతు ధర చెల్లించాలని అన్నారు. డీఆర్ డీవో, ఐకేపీ, మెప్మా అధికారులు ఎప్పటికప్పుడు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కేంద్రాలను విజిట్ చేసి ఎవరికీ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల దగ్గర నుంచి ప్రభుత్వమే వరి ధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు గ్రేడ్ ఏరకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ.2,183 చెల్లిస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువ ఉండేటట్టు చూసుకోవాలని తెలిపారు. చెత్త, తాలు, మట్టిపెడ్డలు, రాళ్లు ఎక్కువ రాకుండా పరీక్షించి, ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం సేకరణలో తరుగు ఉందని చెప్పకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కటిన

మిగతా 2లో

## కన్నీరు పెట్టినా కనికరించలే

(మొదటిపేజీ తరువాయి)



కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకుంటున్న బిజెపి యువత

ఉన్నా ఆయన అనుచరవర్గంలో సీనియర్ నేతఅయిన బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాత్రం స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవడంతో అధికారపార్టీపై పోరు ఖరారయినట్లు స్పష్ట మయింది.

**ఢీకొట్టే వారివైపే చూపు..** నల్లమట్టి, ఆక్రమణలు, పోలీస్ అక్రమకే సులపై గత దశాబ్దకాలంగా పోరాటం చేసిన బిజెపి కార్యకర్తలు జనసేనకు టిక్కెట్టు కెటాయింపుతో కొంత ఆందోళనకు గురయినప్పటికి తమ పోరాటాన్ని కొనసాగించేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం బరిలో ఉన్న పార్టీలలో అధికారబిఆర్‌ఎస్‌ను గట్టిగా ఢీ కొంటున్నది కాంగ్రెస్ పార్టీ అన్నది స్పష్ట మవుతున్నది. ఐతే బిజెపి కాంగ్రెస్‌పార్టీలు భిన్న ధృవాలు, రాజకీయ బద్ద శత్రువులుకావడంతో బిజెపి ఓట్‌బ్యాంక్ కాంగ్రెస్‌పార్టీకి మారే విషయంలో సందేహాలువ్యక్త మవుతున్నాయి. ఈ విషయంలో కొందరు తమక్యాడర్ ఓట్లు తమకే వచ్చేలా స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలో ఉండగా మరో వర్గం కాంగ్రెస్‌లో చేరింది. ఈ విషయంలో బిజెపిలో ఇంతకాలంపోరాటం చేసిన కార్యకర్తల్లోచాలా మందిఅభిప్రాయం మరోలావ్యక్తంచేస్తున్నారు. నాగర్‌కర్నూల్ విషయంలో అధినేతలకే నిబద్దత లేనప్పుడు తమకెందుకు ఉండాలి పోరు ముఖ్యం అందుకు సరైన వేదిక ముఖ్యం అంటున్నారు. తామ పార్టీ అభ్యర్థి లేనందున స్వేచ్ఛగా తమ తమ ఓటు హక్కును బదలాయించుకునే ఆలోచనలో ఉన్నారు. నాగర్‌కర్నూల్‌లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకు నేందుకు నిరంకుశానికి చరమగీతం పాడేందుకు అధికారపార్టీకి సమ ఉజ్జీగా ఉండే పార్టీ వైపే మొగ్గు చేపేందుకు క్యాడర్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెల్సింది. ఐతే ఇది ఎంతవరకు కార్యరూపందాలుస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## నాణ్యత ప్రమాణాలతో దాన్యం సేకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తప్పవని అన్నారు. ధాన్యం నిలువ ఉన్న కేంద్రాలో మౌళిక వసతుల కల్పనతోపాటు, ధాన్యం మిల్లులకు తరలించడానికి తగినంత వాహనాలను, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కల్లం నుండి నేరుగా ధాన్యాన్ని మిల్లులకు తరలించరాదని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలన్నారు. ధాన్యం తూకం వేసిన తరువాత రైతులు విధిగా రశీదులు పొందాలని అన్నారు. రైతులు ధాన్యం అమ్ముకోవడంలో ఏదైనా సమస్యలు ఎదురైతే సంబంధిత పౌర సరఫరాల అధికారులను, ఆర్డీవో, తహశీల్దార్ లను లేదా సంబంధిత వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా కేంద్రాలకు ధాన్యం రాకుండా చెక్ పోస్టలలో నిఘా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఏఈఓలకు, ఐకేపీ, మెప్మా, సహకార పరపతి కేంద్రాల నిర్వాహకులకు పీపీటీ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 వానాకాలం (ఖరీఫ్) ప్యాడీ ప్రొక్యూర్ మెంట్ అవగాహన శిక్షణా శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, (రెవెన్యూ) డీఆర్ డీఓ జిల్లా ఇంఛార్జ్ అధికారి కాంతమ్మ, జిల్లా సివిల్ సప్లై అధికారి రేవతి, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్ప, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద నాయక్, కో ఆప్ రేటివ్ అధికారి ప్రసాద్ రావు, ఏఈఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసిన వారిని ప్రజలు ఆదరిస్తారు

(మొదటిపేజీ తరువాయి)

పథకాలు, కార్యక్రమాలతో గ్రామాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. ఇవన్నీ నిజమైతే నాకు అండగా నిలిచి ఓటెయ్యాలని ఆయన కోరారు. పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్, రూ.200 ఫించన్ ను రూ.2016 చేశామన్నారు . రూ.2016 ఫించను రూ.5000 వేలకు పెంచుతామన్నారు.పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఉద్యోగాలు 32 వేరని, తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు లక్ష 62 వేలని, మరో 90 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేశామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే గతంలో ఉన్న పరిస్థితులే పునరావృతం అవుతాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు తీసుకువచ్చానని చెప్పారు. తెలంగాణలో కరంటు కష్టాలు లేకుండా చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఆహారశుద్ధి పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రజలు అడిగిన పనులన్నీ చేసి చూపించానన్నారు. ఓట్లేసిన, ఓట్లేయని వారికందరికీ పనులుచేశానని, మిగిలిన పనులను చేసి చూపిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క మెట్టు ఎదుగుతున్నామన్నారు.గ్రామాలు నేడు పాడిపంటలతో ప్రశాంతంగా ఉన్నాయని, రెక్కల కష్టంతో ఎవరి కాళ్ల మీద వారు బతుకుతున్నారని మంత్రి చెప్పారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఎంపిపి కృష్ణ నాయక్, జెడ్పిటిసి సౌమ్య నాయక్, నాయక్ , మండలం పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, , రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మారెడ్డి, రంగా రెడ్డి పురుషోత్తం, కార్మిక సంఘం అధ్యక్షులు విక్రమ్, సర్పంచులు మణెమ్మ, శ్రీలత, నిర్మల, కృష్ణవేణి, గోపాల్ నాయక్, శాంత సైయులు, శాంతి భాయి , ఇందిరా, ఉమ, శేఖర్ రెడ్డి, అరుణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

# దారంతా తూట్లు – ప్రయాణికులకు పాట్లు

**- గోతులమయంగా పుట్టపల్లి రోడ్డు - స్పందనలేని రైల్వే అధికారులు**

**- కురుమూర్తి జాతరకు వెళ్లే భక్తులకు ఇబ్బంది**







**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పుట్టపల్లి రైల్వే పరిధిలో ఉన్న రోడ్డు వెళ్లే రహదారిలో గోతుల మయంగా మారింది. ఇంకా రెండు రోజులలో కురుమూర్తి జాతర సమీపిస్తుండగా స్వామివారిని దర్శించుటకు కర్ణాటక ఇతర దేశాల నుండి వేల మంది భక్తులు ప్రయాణం చేస్తూ ఉంటారు. త్వరగా ప్రమాదం జరగకుండా రోడ్డు మరమ్మతులు చేయగలరని అధికారులకు కోరడం జరిగింది. ఈ విషయం రైల్వే అధికారులకు మరియు ఆర్.అండ్.బి. వారు స్పందించడం లేదు. ఎవరు పట్టించుకోకపోవడం వల్ల ప్రయాణికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. ఈ సమస్యపై అధికారులకు, రైల్వే అధికారులకు, ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. అదే విధంగా మలుపులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలకు ప్రధాన సూచికగా మారాయి. మలుపులు దగ్గర ముళ్లపోదలు, ఉండడంవల్ల ప్రమాదాలలో జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి మలుపు గుర్తించేలా హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.



గతంలో వర్షం పడడం వల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేది. గతంలో క్రిందపడి ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం రైల్వే అధికారులకు, ఆర్ .అండ్ .బి. ఒకరి మీద ఒకరు మాకు సంబంధం లేదు అని చెప్పారు. ఈ విషయం వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకోగలరని కోరుతున్నా.

*- గుముడాల రవికుమార్ గౌడ్ కౌకుంట్ల గ్రామస్తుడు*



కౌకుంట్ల నుండి దేవరకద్రకు వెళ్లే రహదారిలో గుంతల మయంగా మారింది. బీటీ రోడ్డును వెంటనే మార్చి రైల్వే అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గుంతల మయంగా ఉన్న రోడ్డును మరమ్మతులు చేయగలరని కోరుతున్నా. మలుపులో ముళ్లపొదలు ఉండడంవల్ల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది.

*- సాంబశివుడు .గ్రామస్తుడు*

# రైతులు మళ్ళీ చీకటి రోజులు చూడొద్దు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రైతులు మళ్ళీ ఆ చీకటి రోజులు చూడొద్దు.. కరెంటు కోసం రైతులు వ ం ర ణ శ ్ య ్య ్పై వెళ్లకూడదని కాంగ్రెస్ కు ఓటేస్తే అదే పరిస్థితి దాపురిస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి పొరపాటు చేయొద్దని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అని, నాటి నుండి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి గుండ్ల పొట్లపల్లి గ్రామ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ప్రజలకు భారత రాష్ట్ర సమితి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. అంతకుముందు పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. తాము చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి వలసలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం : కాంగ్రెస్ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని కాంగ్రెస్ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తాతల కాలం నుండి మా కుటుంబం రాజకీయ కుటుంబమన్నారు, తాండ్ర గ్రామానికి మొదటి సర్పంచి మా తాత గారని ఈ సందర్భంగా ఆయనకు గుర్తు చేశారు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి మా తండ్రి కాయితి ప్రభాకర్ రెడ్డి జ్ఞాపకార్థంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు, మా గ్రామ ప్రజలకే కాకుండా నియోజవర్గ ప్రజలకు కూడా తన సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు, పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు, ఈ ప్రాంత అభివృద్దే తన లక్ష్యమని, అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మన బ్రతుకుల బాగు కోసం కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ యువ నాయకుడు ఆశాదీప్ రెడ్డి కోరారు.

# మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- వనపర్తి మండలం తండాల్లో ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి రూపురేఖలు మార్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి గత ఎన్నికలకు మించిన భారీ మెజారిటీ తో గెలిపించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజస్విని తండా ప్రజలను విజ్ఞప్తి చేసారు. గురువారం వనపర్తి మండలం లో కందిరీగా తండా, హామీయా తండా, ఎద్దుల గేరి, నాగమ్మ తండాలో స్థానిక సర్పంచులు, నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపిపి ప్రమీల, మండల అధ్యక్షులు మాణిక్యం, మండల యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల రాము,సింగల్ విండో అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ రామకృష్ణ రెడ్డి నాయకులు శంకర్ నాయక్, తిరుపతయ్య, నాగమ్మ తండా మాజీ సర్పంచ్ గోపాల్, చందు, గౌడ్ నాయక్, పద్య నాయక్, శేఖర్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి
### - నోడల్ అధికారి శంకర్ నాయక్



**కొస్గి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరూ తరగతి వారి సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని నోడల్ అధికారి శంకర్ నాయక్ సూచించారు. గురువారం మండలంలోని ముశ్రీఫా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో భాషా సంఖ్య సామర్థ్యాల సాధన రెండవ దశ కార్యక్రమం అమలు జరుగుతున్నదని అన్నారు. చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలు వంటి అంశాలు విద్యార్థులు సాధించడంపై ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. నెలవారిగా అన్ని రకాల మూల్యాంకనాలు పూర్తి చేసి విద్యార్థులు సాధించిన ప్రగతి నివేదికలు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పాఠ్యాంశాలను అవగాహన చేయడములో వర్క్షీట్స్ పూర్తిచేయించడములో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాలలను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, సిఆర్పిలు జియోద్దీన్, పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే బహుజన ఆశీర్వాద సభ



**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని ఐజా పట్టణ కేంద్రంలోని ఆర్అండ్బిగెస్ట్ హౌస్ కు సమీపంలోని గ్రౌండ్ నందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన ఆశీర్వాద సభ నిర్వహించడం జరుగుతున్నది. ఈ సభకు ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విచ్చేయుచున్నారు. ఈ సభను విజయవంతం చేయాలని ఐజ మండల బిఎస్పి ఇన్చార్జి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ప్రసన్నకుమార్ కూడా విచ్చేయుచున్నారు కాబట్టి ఆలంపూర్ నియోజకవర్గంలోని బహుజన సోదర సోదరి మనులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి, పెద్ద మునగాలచేడు సర్పంచ్ విజయలక్ష్మి కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అడ్డాకుల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడ్డాకుల మండలంలోని కందూర్ పెద్దవాగులో 70 సంవత్సరాలలోని కాంగ్రెస్ పార్టీ హయంలో ఎండాకాలంలో ఎప్పుడైనా నీరు ప్రవహించిందా.. ఓటర్లు గమనించాలని కోరారు. పెద్దవాగులో కృష్ణ నీటిని ప్రవహింప చేయడంతో పాటు కృష్ణా జలాలతో పెద్ద వాగు ద్వారా మండలంలోని చాలా గ్రామాలలోని చెరువులను నీటితో నింపి, రైతులకు సాగు, త్రాగునీటి కష్టాలను తీర్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాధిక, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, మండల రైతు స మన్వయ కర్త తిరుపతిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, దేవేందర్ రెడ్డి, శృతి రెడ్డి, ఫాతిమా బేగం, డి.శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసులు, మహిళలు, నాయకులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడంగల్ తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు వీరేష్ గౌడ్



**మద్దూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి మద్దూరు మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడంగల్ తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు వీరేష్ గౌడ్ గురువారం హైదరాబాద్లో రేవంత్ రెడ్డి నివాసంలో రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఆయనతోపాటు వార్డ్ మెంబర్ రాములు, సాయిబాబా, కూతల శ్రీను, గోవిందు, కృష్ణ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ పచ్చి అబద్ధాలు చెప్తారు
### - కర్నాటక విద్యాశాఖ మంత్రి ఎం.సి సుధాకర్



**మానవపాడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ దేశంలో బిజేపీ పార్టీ పచ్చి అబద్ధాలు చెప్తూ ప్రజలను మోసం చేస్తూ చేస్తున్నారని ,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని కర్నాటక విద్యాశాఖ మంత్రి ఎం.సి సుధాకర్ అన్నారు.గురువారం వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కర్నాటక రాష్ట్ర చెల్లగేర ఎమ్మెల్యే రఘు మూర్తి, అలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా కర్నాటక రాష్ట్రంలో ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను మొదటి అసెంబ్లీ సమావేశాల్లో అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుని నెరవేర్చమని తెలిపారు.అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రజల్లో విశ్వాసం కలిగేలా తెలుసుకునేందుకు ఎన్నికల పరిశీలకులకుగా తాను వచ్చినట్లు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర స్థాపనకు ఆనాడు సోనియా గాంధీ సంపూర్ణ మద్దతు సహకారం ఇవ్వడం వల్లే ఇవాళ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి అవుతున్న దాని ప్రతిఫలాలు రాష్ట్ర ప్రజలకు చేరలేదని బీఆర్ఎస్ పార్టీని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఆర్డీఎస్ శాశ్వత పరిష్కారం చూపుతాం.. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరు రాష్ట్రాల సమన్వయం తో ఆర్డీఎస్ కు శాశ్వత పరిష్కారం చూపి రైతులను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు.ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు.పదేళ్లు అయిన చిన్నోనిపల్లి రిజర్వాయరర్ పూర్తి కాలేదని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. రిజర్వాయర్లపై ఏలాంటి అవగాహన లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు వచ్చి మాయమాటలు చెప్పి రైతులను ప్రజలను మోసం చేస్తారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాశపోగు రాజు, సర్పంచులు భూషణం, తిప్పమ్మ, జయచంద్రా రెడ్డి, ఆర్డీఎస్ మాజీ ఛైర్మన్ సీతారామి రెడ్డి,రామకృష్ణారెడ్డి, నాగశిరోమణి, బొంకూర్ దస్తగిరి, నాయకులు ఇస్మాయిల్, తేజ, సిరాజ్, జగన్మోహన్ నాయుడు, రమణ, రాజనందం, తదితరులు పాల్గొన్నారు.

## పర్దిపురం గ్రామాన్ని పంచాయతీ చేయాలని నిరసన ర్యాలీ చేసిన యువకులు గ్రామ ప్రజలు




**ఐజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా ఐజ పట్టణ కేంద్రంలో పర్దిపురం గ్రామాన్ని పంచాయతీ చేయాలని నిరసన ర్యాలీ చేసిన యువకులు గ్రామ ప్రజలు పర్దిపురం గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి వేరుచేసి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు మా గ్రామం ఐజ మున్సిపాలిటీలో ఉండడం వల్ల నిధుల కేటాయింపు అభివృద్ధి పనులు మా గ్రామానికి జరగడం లేదు ప్రజల కోరికకు విరుద్ధంగా మా గ్రామంలో డంపింగ్ యార్డ్ వేసి మా పంట పొలాలను నాశనం చేస్తున్నారు దీనికి వ్యతిరేకంగా పోరాడిన రైతుల మీద కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు మేము ఇలాగే మున్సిపాలిటీలో ఉంటే మా గ్రామాన్ని నాశనం చేస్తారు బాధను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎన్నికల సమయం కాబట్టి మా గ్రామంలోకి వచ్చే వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులకు మా గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మా డిమాండ్ కు అనుకూలంగా ఏ రాజకీయ పార్టీ అయితే హామీ ఇస్తుందో ఆ పార్టీకి గ్రామం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కురువ చంద్రన్న కుమార్ యాదవ్ రామకృష్ణ శీను యాదవ్ జగదీష్ మరికొంతమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పులు అందజేస్తాం : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** నాగర్కర్నూలు జిల్లాలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం ఐడిఒసి లోని వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అభ్యర్థుల తుది జాబితా విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ఎన్నికల అధికారులకు సహకరించాలని అన్నారు. గత అక్టోబర్ 4న ప్రకటించబడిన రెండవ ఎస్.ఎస్. ఆర్. జాబితా ప్రకారం జిల్లాలోని నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గాలలో 709076 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వారందరికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం సంబంధిత బిఎల్వోలు పంపిణీ చేస్తారని, అట్టి వివరాలను కూడా పార్టీలకు వివరాలు ఇస్తామన్నారు. ప్రతి ఓటర్కు ఓటర్ స్లిప్పులను అందించే కార్యక్రమాన్ని అధికారికంగానే చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫామ్ 12డి ప్రకారం 300 దరఖాస్తులు ఇంటి నుండే ఓటు వేసేందుకు వచ్చాయన్నారు. వాటి ఓటు వినియోగానికి సంబంధిత రిటర్నింగ్ అధికారి ముందస్తుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందిస్తారని రాజకీయ పార్టీల సమక్షంలోని ఇంటి వద్ద ఓటు వినియోగ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో వైయస్సార్టిపి ఎండి హుస్సేన్, బిజెపి నుండి రాజ వర్ధన్ రెడ్డి, బిఎస్పీ నుండి కే రామకృష్ణ, సిపిఐ నుండి ఎం శివ శంకర్, కాంగ్రెస్ పార్టీ నుండి దేవిడ్, ఎన్నికల డి. టి. రాఘవేందర్, మాలతి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుంది
### - కాంగ్రెస్ అభ్యర్థి కూచూకుళ్ల రాజేష్ రెడ్డి




**నాగర్కర్నూల్, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి కి గడ్డం పల్లి గ్రామ ప్రజలు కాగడలతో ఘనస్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. మరియు శాలువాతో సన్మానించి "డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి ఘనస్వాగతం పలికారు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ,ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లతో ప్రచారాన్ని ప్రారంభించారు, కెసిఆర్ కుటుంబ పాలన పెత్తందారుల దౌర్జన్యాలు అక్రమాలను పారద్రోలాలంటే నాగర్ కర్నూల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కూచుకుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుకాంగ్రెస్ నాయకులు కొండా నాగేష్,గడ్డంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి,తాడూర్ జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి, తెలకపల్లి జడ్పిటిసి సుమిత్ర, నిర్మల, నాగర్ కర్నూల్ మండల్ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ భార్గవి రెడ్డి, తెలకపల్లి మండలం మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉమా దేవి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలం నాయకులు, గ్రామ నాయకులు,గ్రామ యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోస్గిలో ఇంటింటా ప్రచారం



**కోస్గిటౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని 7,8,9,14 వార్డుల్లో ప్రతి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు.సయ్యద్ పాడ్ దర్గా నుండి శివాజీ చౌక్‌వరకు ర్యాలీలోని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 900 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.50 పడకల ఆసుపత్రిని ప్రారంభించుకున్నామని, రెండు కోట్లతో కూరగాయల మార్కెట్ నిర్మాణం, రెండు కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పంచతంత్ర పార్కు, వైకుంఠధామము, కోటి రూపాయలతో నూతన బస్ స్టేషన్, బస్సు డిపో, మహబూబ్నగర్ - చించోలి రహదారి వెడల్పు పనులు పూర్తవుతున్నాయని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెండవసారి గెలిపించాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్ ,బాలేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కోఆప్షన్ సభ్యులు ఓం ప్రకాష్, వెంకట్ నర్సింహులు, విజయ్ కుమార్, లాలప్ప, తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలి

### - బిజెపి పార్టీ అభ్యర్థి రతంగ్ పాండు రెడ్డి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి పార్టీ అభ్యర్థి రత0గ్ పా0డ్ రెడ్డి తెలిపారు. మండలంలో ఉన్న దమాయపల్లి గార్లపాడు, అవంగ పట్టణం, గ్రామాలలో ఉన్న ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. గ్రామ గ్రామాలలో ఉన్న ప్రజలు బిజెపి పార్టీని గెలిపించుకోవడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు చెన్నారెడ్డి, వెంకట్రాం రెడ్డి, గోవిందు నాయక్, రాములు గౌడ్, శ్రీధర్, వేణు, అంకిళ్ల రాజు, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## జె.వి.వి ప్రోద్బలంతో నేత్రదానం



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక మహబూబ్‌నగర్ జిల్లాకమిటీ ప్రోద్బలంతో మృతుని కుటుబ సభ్యులు గురువారం నేత్రదానం చేశారు. గండీడ్ మండలం యూటీఎఫ్ బాధ్యులు గంటా శ్రీనివాస్ సోదరుడు గంటా బాలరాజ్ హన్వాడ మండలం సల్లోనిపల్లి వాసి. వీరు కొంత కాలం నుంచి శ్వాసకోశ వ్యాధులతో బాధ పడుతూ, హైదరా బాద్‌లోని బంజారా హిల్స్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు ఆయన మరణించారు. విషయం తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ నేత్రదాన ఆవశ్యకతను మృతు ని కుటుంబ సభ్యులకు వివరించి, ఆ దిశగా వారిని ఒప్పించారు. దాంతో బాలరాజు నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ వారికి అందజేశారు. బాలరాజు మరణించిన ఆయన కళ్ళు ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతుందని, వారి కుటుంబ సభ్యులు ఎంతో దుఃఖంలో ఉన్నా ఉపకార దృక్పథంతోనే నేత్రదానం చేసినట్లు జన విజ్ఞాన వేదిక మహబూబ్నగర్ కమిటీ తెలిపింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఆ వేదికసభ్యులు మరియు లైన్స్ నటరాజ్ వెల్లడించారు.

## నూతన గృహప్రవేశనికి హాజరైన బిజెపి నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్:** గుడేబల్లూర్ గ్రామ ఎం౦టిసి కొంకల్ వెంకటేష్ నూతన గృహప్రవేశానికి గురు వారం మక్తల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య ముఖ్యఅతిథిలుగా హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్ని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, సినియార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీని గెలిపించండి

### - అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్



**రాజోలి, మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో గురువారం అలంపూర్ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దూర్ లక్ష్మణ్ మహారాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల బహుజన రాజ్యం తీసుకురావాలని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజకీయంగా, సామాజికంగా జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్ మహారాజ్, భాస్కర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ప్రజా ఆశీర్వాద సభ :

### హాజరు కానున్న సీఎం కేసీఆర్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఈనెల 19వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వ హించనున్న బి, ఆర్, ఎస్, ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్నట్లు ఎమ్యల్ఏ మర్రి జనార్థన్ రెడ్డి తెలిపారు ఈసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తునామని బిఆర్ఎస్ శ్రేణులు అదిక సంఖ్యలో పాల్గొన్నాలని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి చేసిన అభివృద్ధి పనుల వల్ల గ్రామాలలో పెద్ద ఎత్తున స్పందన ఉందన్నారు పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కోరారు. అభివృద్ధి సీఎం కేసీఆర్ సహకారంతో జరిగిందని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ముచ్చటగా మూడోసారి 60వేల మెజారిటీతో గెలుపు ఖాయం అని అన్నారు. ఆరు నెలలుగా ప్రజల్లో ఉన్నాను. గెలిచాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీ హబ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాను అని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జెడ్పీటీసీ శ్రీశైలం

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలానికి చెందిన గోటూరు మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, జిఎస్. రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్, పల్లమారి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ గోటూరు, ముచ్చ వెంకటేష్ మాజీ సర్పంచ్ కొండాపూర్, ముఖ్యమైన నాయకులు, అనుచరులతో పాటు హైదరాబాద్ లోని రేవంత్ రెడ్డి స్వగృహంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మంది యువతతో పెద్ద ఎత్తున యువకులు చేరినారు.

## ప్రజలు మార్పు కోరుతున్నారు : మాజీ మంత్రి చిన్నారెడ్డి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో విసుకు చెందిన ప్రజలు గ్రామాల్లో మార్పు కోరుతున్నారని మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు గురువారం గోపాల్పేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకల్లో పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన ప్రభుత్వంపై విసుకు చెంది గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారని రైతులకు రుణమాఫీ ఇవ్వలేదని అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందలేదని తెలిపారు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతులకు పెద్ద మొత్తంలో విద్యుత్ బకాయిలు మాఫీ చేశారని సాగునీటి కోసం కాలువలు తవ్వించా రనీ గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ అందజేస్తామని తెలిపారు చిన్నారెడ్డి వెంట సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి చిట్టెంతోనే సాధ్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రాంమోహన్ రెడ్డి తోనే సాధ్యమన్ని గుడేబల్లూర్ గ్రామ సర్పంచ్ మహదేవమ్మ,యువ నాయకులు గజ్జి ఆంజనేయులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని గుడేబల్లూర్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్, కేసిఆర్ సారథ్యంలో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు మరియు మేనిఫెస్టో లో పేర్కొన్న అంశాలు పురవీధుల్ల గుండా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గజ్జి ఆంజనేయులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగ చేసి చూపించారన్నారు. మక్తల్‌లో చిట్టెం రాంమోహన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో మరోసారి గెలిపించి అసెంబ్లీ పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహదేవమ్మ, గజ్జి ఆంజనేయులు, ఆంజనేయులు గౌడ్, అమ్రేష్, విజయ గౌడ్, శివరాజ్ పాటిల్, బిఆర్ఎస్ సినియార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలతో పేదలకు మేలు



**గండీడ్ మేజర్‌న్యూస్:** గండీడ్ మండలం కొండాపూర్, మన్సూర్ పల్లి,మన్సూర్ పల్లి తండాలో పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ.రామ్మోహన్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ఆయన కూతురు మేఘనా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి మా నాన్నని గెలిపించాలని ప్రజలను మేఘనా రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి బాలయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, గుండాల చెన్నయ్య, దస్తయ్య, తిరుపతయ్య, బుగ్గయ్య, భగవంతు రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యానాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్యా నాయక్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ గౌడ్, అనిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన కొత్తకోట విద్యార్థులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణంలోని మదీనా మస్జిద్ గ్రౌండ్లో నిర్వహించిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో క్లబ్ ఫౌండర్ చీఫ్ ఎగ్జామినేర్ అబ్దుల్ నబీ సారిద్యంలో ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. దీనిలో దాదాపు 20 మంది విద్యార్థి, విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారని సీనియర్ కరాటే మాస్టర్ ఎండి ఇంతియాజ్ తెలిపారు ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థులు, ఎస్. అమ్రి అక్షిత, లోకేష్, అయాన్ రెడ్డి, సాదత్ అలీ, షాక్ అలీ, ఆరెంజ్ బెల్ట్ సాధించిన లక్కీ, వైశ్విక్ తేజ్, తుషిప్, గ్రీన్ బెల్ సాధించిన నవ్య, నందన్, ముషారాఫ్, మెరూన్ బెల్ట్ సాధించిన సోహెల్, బ్రౌన్ బెల్ట్ సాధించిన సాయి, దినేష్, హర్షత్, ఈ విద్యార్థులు సాధించారు విద్యార్థులు ఫండమెంటల్ బేసిక్స్ కతస్ కిక్స్ మూమెంట్స్ కిక్స్ బ్యాలెన్స్ మరెన్నో విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులకు క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ చేతుల మీదుగా బెల్ట్ సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో క్లబ్బు సీనియర్ కరాటే మాస్టర్ జాఫర్ , సాదిక్ , జి. హరీష్ య దవ్, మంజునాథ్, కురుమూర్తి యాదవ్, వద్దే శివరాజ్,జె.ఆర్. సుమ, జాంగిర్, సీనియర్ కరాటే మాస్టర్ ఎండి ఇంతియాస్ పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా జర్నలిస్టు డే వేడుకలు
### - ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జర్నలిస్టు డే వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ శివరాం తో కలిసి జర్నలిస్టులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాం పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రింట్ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అశోక్, అధ్యక్షులు చేగురి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బాలయ్య, ఉపాధ్యక్షులు రామ్ చందర్ , కార్యదర్శి ఫయాజ్, కోశాధికారి నరేష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు పరమేష్, హబీబ్, విష్ణు, వెంకటేష్, మధు, మహేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**పానగల్ (మేజర్ న్యూస్)** మండల పరిధిలోని వెంగ లాయిపల్లి గోప్లా పూర్ మల్లాయిపల్లి గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను గురువారం ఐకెపి సీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి సీసీలు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల దగ్గరికి ధాన్యం తెచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ధాన్యం తేమశాతం వచ్చేంతవరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు, కార్యక్రమంలో సీసీలు నాగరాజు వివిధ గ్రామాల మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన డాక్టర్ పగిడాల



**పానగల్ (మేజర్ న్యూస్):** కొల్లాపూర్ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రజా డాక్టర్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ టిపిసిసి అధ్యక్షుడు ఎనమల రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం హైదరాబాదులోనీ రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డాక్టర్ పగిడాలకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో అభివృద్ధి పాలన అంతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని రేవంత్ రెడ్డి కోరారు. పార్టీలో చేరిన వారికి స్థానం కల్పిస్తామని. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కదిరేపాడు మాజీ సర్పంచ్ పానుగంటి రామకృష్ణ తొ పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 500 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ పగిడాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఐసిసి ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ కేతూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పెద్దదిన్నె గ్రామం పోలింగ్ స్టేషను సందర్శించిన్న ఎంపీడీవో రాఘవ పోలింగ్ కేంద్రం లో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోమని పంచాయతీ కార్యదర్శి సూచించడం జరిగింది అలాగే ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్క ఓటరు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# 19న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి
### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 19న తలపెట్టిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం డబల్ బెడ్ రూమ్, మినీ స్టేడియం ఆవరణ మైదానంలో ఏర్పాటు చేస్తున్న సభస్థలిని స్థానిక నాయకత్వం కలిసి ఆయన పరిశీలించారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 19వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు కల్వకుర్తి ప్రాంతానికి రావడం జరుగుతుందని పేర్కొన్నారు, 8 మండలాలు, రెండు మున్సిపాలిటీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు 75 వేల వరకు సభస్థలికి రావడానికి లిస్టు అందించారని ఆయన తెలిపారు, లక్ష మందితో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేశాం కాబట్టే, ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా తరలివస్తున్నారని ఆయన తెలిపారు, కాంగ్రెస్ బిజెపి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని బిఆర్ఎస్ ను ఆదరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు, ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కంకణబద్ధంగా పనిచేస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీపీ మనోహర, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్, తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, నాయకులు శ్రీశైలం గౌడ్, గోపాల్, నూనె శీను, వట్టేపు కిషోర్ తదితరులు ఉన్నారు.

# గత పదేండ్లేలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించింది
### - వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



**కొత్తకోట మేజర్‌న్యూస్:** గత పదేండ్లేలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని , కొత్తకోట పట్టణంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో ఒకటో వార్డు రెండో వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంలో వనపర్తి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచార సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలకుల నిర్లక్ష్యం వలన కొత్తకోట పట్టణంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని గత పదేండ్లేలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని అందుకే కాంగ్రెస్ పార్టీ తోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారిన జనం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటే ఓ నమ్మకం ఓ భరోసా అని అయన అన్నారు. ఇంత పెద్ద కొత్తకోట పట్టణంలో ఒక్క పేదవానికి ఒక్క ఇల్లు నిర్మించలేని ప్రభుత్వం ఓటు అడిగి అర్హత లేదని అన్నారు. ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన కోసం పని చేసిందన్నారని , ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఊరురా నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కొత్తకోట పట్టణంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించని పాపాన పోలేదని పట్టణ ప్రజలు అగ్రహంతో ఉన్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి చేయకపోగా ఈ ప్రాంతంలో లభించే ఇసుక ఒండు మట్టిని అమ్ముకొని ఆర్థికంగా బలోపేతమయ్యారు. అభివృద్ధిని విస్మరించి అవినీతి అక్రమాలకు పాల్పడే బిఆర్ఎస్ అభ్యర్థి కావాలా ప్రజల మధ్యన నిత్యం మీ కుటుంబ సభ్యుడిగా మీలో ఉండే అభ్యర్థి కావాలో ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిఎంఆర్ కు మద్దతు ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి వారిని మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్ల బాబు, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, కదిరె సాయిల్ యాదవ్, పి మోహన్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి, ముంత సాయిలు యాదవ్, గంగు బాల్ రెడ్డి, వనపర్తి కృష్ణారెడ్డి, రెడ్డి జగన్మోహన్ రెడ్డి, ముంత లక్ష్మయ్య యాదవ్, మద్దిగట్ల శాంతి రెడ్డి, వై శేఖర్ రెడ్డి, పి రవికుమార్, లక్ష్మణ్, మొద్దు శీను, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బి.ఎస్.పి జిల్లా నాయకులు చెన్నరాములు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో గురువారం వనపర్తి జిల్లా బీఎస్పీ నేత చెన్నరాములు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి సంకల్ప బలంతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి దిశగా కొనసాగు తుందన్నా,రు. అందుకే అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం కోసం మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఎస్.పిని వీడి బి.అర్. ఎస్ పార్టీలో చేరానని ఆయన చెప్పారు. సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉన్నానని బి.ఎస్.పిలో చేరి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు బి.ఫాం అందజేయకపోవడం తీవ్రంగా బాధించిందన్నారు.అదేవిధంగా నందిమల్ల గడ్డకు చెందిన నందిమల్ల కిరణ్ అధ్వర్యములో 50మంది పార్టీ లో చేరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సహదేవ్ యాదవ్,సర్పంచ్ చెన్నారెడ్డి, చెన్నరాములు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం,ఇతర కార్యకర్తలు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైఎస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్,మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడు ,వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు ఉన్నారు.

## స్వార్థ రాజకీయాలకు నాన్న పేరును వాడుకుంటే ఉపేక్షించబోమని హెచ్చరించిన ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి తనయుడు గౌతమ్



**అయిజ మేజర్ న్యూస్ :** రాజకీయంగా లబ్ది పొందడానికే మా నాన్న మాజీ జెడ్పిటిసి, ఉత్తనూరు తిరుమల్ రెడ్డి పేరు వాడుకుంటున్నారని ఆయన కుమారుడు గౌతమ్ రెడ్డి ఆరోపించారు. గురువారం అయిజ పట్టణంలోని తిరుమల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన తిరుమల్ రెడ్డి అభిమానులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మా నాన్న తిరుమల్ రెడ్డి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఇద్దరు బిఆర్ఎస్ ఎంఎల్ఎలను ఒంటిచేత్తో గెలిపించాడు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 10 మంది కౌన్సిలర్లను బిఆర్ఎస్ కు ఎదురు నిలిచి గెలిపించారన్నారు. కానీ వారు నాన్న చనిపోయిన తర్వాత మా కుంటుంబానికి అండగా నిలబడలేదని మండిపడ్డారు. పైగా నన్ను రాజకీయాల్లోకి రాకుండా ఇప్పుడే ప్రజల్లోకి వెళ్ళవద్దని నన్ను తప్పుదారి పట్టించి, నన్ను కోపిష్టి అని తప్పుడు ఆరోపనలు చేశారని అన్నారు. నాన్న తెచ్చిన నిధుల ద్వారనే అయిజ పట్టణం పల్లెలు అభివృద్ధి చెందాయని అన్నారు. దమ్ముంటే మా గురువు తిరుమల్ రెడ్డి అని చెప్పుకునే నాయకులు నాన్న ఫోటో లేకుండా, పేరు చెప్పకుండా ప్రజల్లో కి వెళ్ళాలని సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు మోసం చేశారు కాబట్టి కాంగ్రెస్ అభ్యర్థి, సంపత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే సలహాతో ఏఐసిసి ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన అస్తవ్యస్తంగా ఉంది అన్నారు ఈ కుటుంబ పాలన దోపిడి దొంగల పాలనను అరికట్టాలంటే కాంగ్రెస్ కు ఓట్లు వేయాలని కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాన్న ఆశయాలతో ప్రజల వెంటే ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. సంపత్ కుమార్ దమ్మున్న నాయకుడు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిస్కరిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
17 నవంబరు 2023

## ప్రజలకు మేలు చేసేది తెలంగాణ ప్రభుత్వమే
## - మక్తల్ టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**ఆత్మకూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాలలో మక్తల్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచార నిర్వహించారు. బాలకిష్టాపూర్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మరథం పట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు మేలు చేసిన తీరును వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో ఆత్మకూరులో గొల్ల వీధి ప్రజలు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ లో చేరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శివరంజని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ అనిల్ గౌడ్ వైస్ ఎంపీపీ కోటేశ్వర్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి





**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలైన పుట్టపల్లి, రాజోలి, కౌకుంట్ల మండలంలో భారీ ర్యాలీతో ఆల వెంకటేశ్వర్ రెడ్డికి స్వాగతం పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పిటిసి సభ్యురాలు అన్నపూర్ణ శ్రీకాంత్ మరియు వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలో ర్యాలీతో, ఆల వెంకటేశ్వర్ రెడ్డికి పూల మాలతో, శాలువతో సన్మానించిన గ్రామస్తులు. ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆలా వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కౌకుంట్ల మండల నాయకులు, కేబిఆర్ గౌడ్, నవీన్ గౌడ్, కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రావు, రాజోలి సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, ఇశ్రంపల్లి సర్పంచ్ శివరాజ్, మాజీ ఎంపీపీ గోపాల్, పుట్టపల్లి తుమ్మల రామ్ రెడ్డి, రాజోలి ఉపసర్పంచ్ నాగిరెడ్డి, దేవరకద్ర మండల బిఆర్ఎస్ నాయకులు మరియు కౌకుంట్ల మండల బిఆర్ఎస్ నాయకులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : డీఎస్పీ కృష్ణ కిషోర్

**లింగాల, మేజర్ న్యూస్:** ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడిలకు గురికా కుండా బాధ్యతా యుతంగా ప్రభుత్వా న్ని ఎంచుకోవడానికి ఓటు హక్కు వినియోగించుకోవాలని అచ్చంపేట డిఎస్పి కృష్ణ కిషోర్ సూచించారు. ఈనెల 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ గురువారం లింగాల ప్రధాన రహదారుల గుండా పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోభాలకు గురికా కుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అమ్రాబాద్ సీఐలు అనుదీప్ ఆదిరెడ్డి, లింగాల ఎస్సై శ్రీనివాసులు పోలీసులు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరిక



**కోస్గి, మేజర్ న్యూస్ :** కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి సమక్షంలో గురువారం కోస్గిం మండలంలో బిఆర్‌యస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారీగా చేరారు. గుండుమల్‌లో బలబద్రాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌యస్ పార్టీకి చెందిన 60 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా కొమ్మూరు గ్రామంలో 100 మంది బిఆర్‌యస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి తిరుపతిరెడ్డి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బందికి రాండమైజేషన్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పోలింగ్ విధులలో పాల్గొననున్న సిబ్బందికి సంబందిచిన రెండవ విడత రాండమైజేషన్ కార్యక్రమాన్ని శాసన సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకుడు సంజయ్‌కుమార్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని యన్ఐసి సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు డా॥ కుందన్ యాదవ్, జిల్లా కలెక్టర్ రవి నాయక్, యస్‌పి హర్షవర్ధన్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## వత్తుగుండ్ల తాండలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్ రెడ్డి ప్రచారం



**దామరగిద్ద మేజర్. న్యూస్ :** వత్తుగుండ్ల ఆశన్ పలి గన్రెడ్డిపల్లి లక్షిమిపూర్ తదితర గ్రామాలలో గురువారం బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజెందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం 24 గంటల విద్యుత్ అందిస్తుంది కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ మొత్తం చీకటిగా మరి పోతుందన్నారు ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధిని చూసి ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించలని కోరారు కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి క్రాంతి,మండల నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు ఈదప్ప జిల్లా రైతు బంధు అధ్యక్షడు భీమయ్యగౌడ్ తోపాటు అయ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు విలేకరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులందరూ కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని... ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అంజన్ ప్రసాద్, దేవసూగురు సురేందర్, రిపోర్టర్ లు మామిళ్ల పృథ్వీరాజ్, నవీన్ కుమార్, శంకర్ కుమార్,లక్ష్మా రెడ్డి, అంబాదాస్, ప్రదీప్, గోవింద్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నాయకులు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఎన్.బి నాయుడు, శివకుమార్ ఆధ్వర్యంలో నాలుగు 15 వార్డులలో కార్యకర్తలతో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా ఎన్.బి నాయుడు, శివకుమార్ మాట్లాడుతూ రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు,దళిత బంధు,గృహలక్ష్మి, ఇలా నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో కురువ అంజప్ప, ఎల్లప్ప, రామంజి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వృద్ధుడు మృతి

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం జోగులాంబ హాల్ టు స్టేషన్లో ఓ రుద్దుడు పట్టాలు దాటుతుండగా హజ్రత్ నిజాముద్దీన్ నుండి తిరుపతికి వెళ్లే రైలు నెంబర్ 1 2 7 0 8 ఢీకొనడంతో వృద్ధుడు 80 సంవత్సరాల నుండి 85 సంవత్సరాలు ఉంటుందని అక్కడి ప్రయాణికులు తెలిపారు. రైలుఢీకొనడంతోవృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ప్రయాణికులు అన్నారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
## - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే...ఏం అభివృద్ధి చేశారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా కట్టారా అని నిలదీశారు. రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జూరాల, సంగంబండ రిజర్వాయర్ ముంపు గ్రామాలకు ఇంకా పునరావాసం కల్పించలేదని అన్నారు. ప్రచారంలో భాగంగా గురువారం మాద్వార్, కర్ని, పంచ లింగాల, చిన్న గోప్లాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. మాద్వార్ లో తిమ్మప్ప గట్టు నుంచి బీటీ రోడ్డుతో పాటు కళ్యాణ మండపం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కర్నిలో మాట్లాడుతూ...గుంటి రంగ స్వామి ఆలయానికి కనీసం రోడ్డు వేయించలేదని, తాను గెలిచిన తరువాత రోడ్డుతో పాటు...గజరం దొడ్డి నుంచి ఎర్సాన్ పల్లి, కర్ని రోడ్డు వేసి ప్రజల కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. జక్లేర్, కర్నిలలో నూతన మండలాలుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. పంచ లింగాల, చిన్న గోప్లాపూర్ లలో సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ ప్రచారంలో నేతలు చంద్రకాంత్ గౌడ్, లక్ష్మారెడ్డి, రవికుమార్ యాదవ్, గణేశ్ కుమార్, కావలి తాయప్ప, శేఖర్ గౌడ్, పంచలింగాల నగేశ్, మాజీ ఎంపీటీసీ రాధా దత్తూరాం, మైబూ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచ్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులైన లక్షలాదిమంది ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తుందని సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు న్యాయం చేస్తుందని నమ్మకంతో కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం జరుగుతుందని గురువారం రోజు అల్లంపూర్ మండలం కోనేరు గ్రామానికి చెందిన సర్పంచ్ లక్ష్మన్న ఉపసర్పంచ్ నరసింహ గ్రామస్తులు ఏం సుధాకర్ రెడ్డి మల్లికార్జునరెడ్డి చిన్న చెంచన్న మరి కొంతమంది శాంతినగర్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్మాయిల్ అధ్యక్షతనలో ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్‌తో కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. తెలంగాణ వచ్చిన మొట్టమొదటిసారి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు తెలంగాణ రాష్ట్రంగా చేశాడని కేసీఆర్ పై మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రము మహమ్మదాబాద్ లో బిజెపి కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం మండల అధ్యక్షుడు కురువ కృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకి ఇస్తున్న కేంద్ర నిధులు మరియు పథకాల గురించి వివరిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడగానే అర్హత గల ప్రతి ఒక్కరికి పెన్షన్లు, ఇండ్లు తదితర ఎన్నో పథకాలు అమలులో ఉంటాయని తెలియజేస్తున్నారు. ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పథకాలు ఉంటాయని, సామాజిక న్యాయం జరగాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని, అందుకు ప్రతి ఒక్కరు విధిగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్ల అనిల్, కొమిరె తిపతయ్య, రవి,, ఇట్లా ఆంజనేయులు, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పేదలకు భరోసా - కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకో లేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలుపరిచే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు వచ్చామని పేదలకు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఎంతో భరోసా కల్పిస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని గౌరారం తండా మంగనూరు తదితర గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. రెండు పర్యాయాలు అవకాశమిచ్చిన సద్వినియోగం చేసుకోలేకపోయినా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గం లోని ప్రతి ప్రజలు ఎమ్మెల్యే గానే భావించాలని అందరిని సమానంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్య నాయకులు లక్ష్మణ్ నాయక్ వట్టెం సర్పంచ్ అమృత్ రెడ్డి భగవత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ జడ్పీ టీసి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పెబ్బేరు మండల మాజీ జడ్పీ టీసి కేశపాగ ప్రకాష్ గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ పెబ్బేరు జడ్పీ టీసీ కేశపాగ ప్రకాష్ మాట్లాడుతూ జడ్పీ టీసీ గా ప్రమాణ స్వీకారం చేశామే తప్ప అది కేవలం పదవి పేరు చెప్పుకునేందుకే పనికి వచ్చిందని ఆయన చెప్పారు. కానీ ఎలాంటి పనులలో తమకు ప్రాధాన్యత లేదని తెలంగాణ పదేళ్ల పాలనలో విసిగివేసారి నేడు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి లో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన ప్రకాష్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. కార్యక్రమంలో పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగాపురం రామచంద్రారెడ్డి , వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిక



**నారాయణపేటమేజర్ న్యూస్ :** పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సమక్షంలో నారాయణపేటకు చెందిన 9వ వార్డు కౌన్సిలర్, స్వేరో అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు యు. మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్యాసనోళ్ళ శ్రీకాంత్ ముదిరాజ్,బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ గౌడ్, వీరితోపాటు ధన్వాడ మండలానికి చెందిన గోటూరు మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి, జిఎస్. రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్, పల్లమారి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ గోటూరు, ముచ్చ వెంకటేష్ మాజీ సర్పంచ్ కొండాపూర్, ముఖ్యమైన నాయకులు, అనుచరులతో పాటు హైదరాబాద్ లోని రేవంత్ రెడ్డి స్వగృహంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మంది యువతతో కౌన్సిలర్ మహేష్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు చేరడం జరిగింది.

## వ్యక్తి దారుణ హత్య

**ఇటిక్యాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని వల్లూరు గ్రామంలో గురువారం తెల్లవారుజామున వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది. అలంపూర్ సీఐ రాజు కథనం మేరకువివరాలు ఇలా ఉన్నాయి. వల్లూరు చెందిన చిన్న హుస్సేన్ 65 ను అదే గ్రామానికి చెందిన శేషన్న పాత కక్షలతో వేట కొడవలితో తలపై నరకడంతో. చిన్న ఉషన్ అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. మృతునికి భార్య పింజరి పకీరమ్మ ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారని కుమారుడు ఆరు నెలల క్రితం మరణించినట్లు తెలిపారు. కోదండపురం ఎస్ఐ కృష్ణదేవరా సంఘటన స్థలానికి బృందంతో వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొల్లాపూర్ యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎల్లేని



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరైన కొల్లాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్లేని సుధాకర్ రావు మరియు బాహుజన నాయకుడు సింగోటం రామన్న. మొదటగా యాదవ కుల వాయిద్యాలతో ఎల్లేని సుధాకర్ రావుకి స్వాగతం పలికారు. అనంతరం భారతీయ జనతా పార్టీ వివిధ హోదాలలో కొనసాగుతున్న నాయకులు ఎల్లేని సుధాకర్ రావుకి శాలువాతో సన్మానించారు. అనంతరం యాదవ సమాజం కమిటీతో చర్చించి మేనిఫెస్టోనీ రూపొందించి భారతీయ జనతా పార్టీ అధికారంలో వస్తే మాన్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని మేనిఫెస్టోను సుధాకర్ రావు కీ సమర్పించారు. ఈ సందర్భంగా ఎల్లేని మాట్లాడుతూ యాదవ జాతి బిడ్డలు కొల్లాపూర్లోనే వ్యాపారాలు చేయాలన్నదే నాకళ అని అన్నారు. నేను గెలిచక రాజకీయంగా యాదవులకు జన ప్రతిపాదన ప్రాధాన్యత కచ్చింతంగ ఉంటుందని మరియు యాదవులకు శ్రీ కృష్ణుడి మందిరం, యాదవ సమాఖ్య భవనం, మాధవ స్వామి ఆలయాన్ని, మదన గోపాల స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని యాదవుల సమక్షంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేనితో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, బీజేపీ నాయకులు, యాదవులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



**మానవపాడు మేజర్ న్యూస్:** ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ రమణా రావు అన్నారు.గురువారం మండల పరిధిలోని చందూరు, పల్లెపాడు గ్రామాల్లో ఓటు హక్కు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సరైన అభ్యర్థికి ఎలాంటి భయం లేకుండా ఓటు వేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసేందుకు వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ఆదర్శ ప్రవర్తన నియమవళి గురించి వివరించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను సీ-విజిల్ యాప్ ద్వారా ఎలా చేయాలో వివరించారు. సర్పంచ్ నరసింహులు, ఉపాధిహామీ ఏపీఓ లాలునాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ రాముడు,రామాంజనేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా బాలాజీ సింగ్ నియామకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా బాలాజీ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు, పార్టీ గుర్తించి ఈ పదవి కట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు, బాలజీ సింగ్ నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థి



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** సిసిఆర్టి హైటెక్ సిటీ హైదరాబాద్ లో గురువారం నిర్వహించిన కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీలలో విజువల్ ఆర్ట్స్ త్రీడి విభాగంలో మహబూబ్నగర్ జడ్.పి.హెచ్.ఎస్ నిజాలాపూర్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి భవాని రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిని సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయ్యింది. మహబూబ్నగర్ పేరును ప్రఖ్యాతింపజేసిన విద్యార్థిని భావాణిని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రవీందర్ అభినందించారు. జాతీయస్థాయిలో కూడా మొదటి బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి తో పాటు గైడ్ వ్యవహరించిన సరిత టీచర్ ని మరియు వారి పాఠశాల సిబ్బందిని డిఈవో అభినందించారు.

## బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రాన్ని బస్టాండ్ సమీపంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని వనపర్తి నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి పార్టీ కార్యాలన్నీ గురువారం నాడు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నివేదిక్రపాలన కుటుంబ పాలన పోవాలంటే ఒకసారి బిజెపి పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు మాజీ కౌన్సిలర్ వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సీతారాములు మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి అరుణ స్వాతి కేశవులు మాధవరెడ్డి వెంకటేష్ అరుణ తల్లి పాల్గొన్నారు.

## మేఘారెడ్డి గెలుపు కోసం జోగులాంబ ఆలయం వరకు యువకుడి పాదయాత్ర



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘా రెడ్డి గెలుపు కోసం పెబ్బేరు మండల కేంద్రం నుంచి అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయం వరకు చెలిమిళ్ళ గ్రామానికి చెందిన గోవింద్ అనే యువకుడు గురువారం పాదయాత్ర గా బయలుదేరారు. వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి ఘన విజయం సాధించాలని, అదేవిధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేస్తున్నట్లు యువకుడు చెప్పారు. ఈ సందర్భంగా మెగా రెడ్డి స్వయంగా యువకుడి పాదయాత్ర జెండా ను ఊపి ప్రారంభించారు.తన గెలుపు కోసం పాదయాత్ర చేసే యువకుడికి తాను ఎల్లప్పుడూ అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ పాలనలోని అభివృద్ధి పనులు - జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన లోని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి జరిగాయని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేకర్ అన్నారు. గురువారం మరికల్ మండల పరిధిలోని రాకొండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గాదం మల్లేష్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మరికల్ మండల మత్స్య కార్మిక సంఘం చైర్మన్ కానుగంటి నారాయణ, మరికల్ మండల వైస్ ఎంపీపీ రవికుమార్, మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాదం మల్లేష్, నాయకులు చిన్న వెంకట్ రాములు, రాజేశ్వర్ రెడ్డి, కురువ అంజనేయులు, వైన్స్ నరహరి, బి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేసీ డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, జిల్లా నాయకులు సూరేష్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కున్సీ గ్రామంలో మక్తల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి కి మద్దతుగా ముమ్మరంగా ఇంటింటి కి తీరుతూ ప్రచారం చేశారు. రాష్ట్రంలో కుటుంబ పాలన అంత మొందించి దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయిని అందుకు డబుల్ ఇంజిన్ సర్కార్లే కారణమన్నారు. కావున గ్రామంలో మోది ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ ఒక సారి మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి కి అవకాశం ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు లక్ష్మి, హనుమంతు, సిద్దలింగారెడ్డి, చంద్రశేఖర్ రాజు, శివశేటి, సుగురప్ప, మహాదేవప్ప, జనార్ధన్ గౌడ్ ,అశోక్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రాండమైజేషన్ విజయవంతం - జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పీ.ఓలు, ఎ.పీ.ఓలను వనపర్తి నియోజక వర్గ సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సమ క్షంలో గురువారం ఉదయం ఐ.డి.ఒ.సిలోని ఎన్.ఐ.సిహాల్లో ఆన్లైన్ వెబ్ ద్వారా రెండవ ర్యాండమైజేశన్ పూర్తి చేశారు. దీనితో వనపర్తి అసెంబ్లీ నియోజకవ ర్గానికి పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందికి పోలింగ్ స్టేషన్లు కేటాయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు, 20 శాతం అదనపు సిబ్బంది తో కలుపుకొని 356 మంది పి.ఒలు, అంతే మొత్తంలో ఎ.పి.ఒలు, ఇద్దరేసి ఒ.పి.ఒలతో ఒక పోలింగ్ టీం ఉంటుందని తెలియజేశారు. ఈ రోజు ఎంపిక అయిన సిబ్బందికి త్వరలోనే మరోవిడత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ.డి.యం. విజయ్, కలెక్టరేట్ ఎ.ఒ మోహన్ కృష్ణ ర్యాండమైజేషన్ సందర్భంగా ఉన్నారు.

## జిల్లాలో గురువారం వరకు 2 కోట్ల 22 లక్షల 45 వేల రూపాయలు సీజ్ - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30 న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలుఉన్నందున నాగర్‌కర్నూల్ జిల్లాలో 24ఐ7 ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో గురువారం వరకు 291 క్యాష్ సీజ్ కేసులు చేసి 2,22,45,488 /- రూపాయలు నగదును సీజ్ చేయడం జరిగింది, మొత్తం 382 లిక్కర్ కేసులు చేసి 5604 లీటర్ల మద్యంని సీజ్ చేయడం జరిగింది అందులో 2434 లీటర్ల సార, 3167 లీటర్ల బీర్లు సీజ్ చేయడం జరిగినది సీజ్ అయిన లిక్కర్ అమౌంట్ అందజ 27,83,268/-, అలాగే 937 బైండ్ ఓవర్ కేసులు చేసి 2109 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగినది అని, 23 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ ఒక ప్రకటన లో తెలిపారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి - మున్సిపల్ కమిషనర్ నర్సింహ




**గద్వాల మేజర్‌న్యూస్:** ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని మున్సిపల్ కమిషనర్ నర్సింహ అన్నారు. గద్వాల పట్టణంలోని నవోదయ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఓటు హక్కు సద్వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహిచారు. ఈ సందర్భంగా సదస్సులో మున్సిపల్ కమిషనర్ మాట్లాడారు. సరైన అభ్యర్థికి ఎలాంటి భయం లేకుండా ఓటు వేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసేందుకు వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ఆదర్శ ప్రవర్తన నియమవళి గురించి వివరించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను సీ - విజిల్ యాప్ ద్వారా ఎలా చేయాలో వివరించారు. అనంతరం ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థినిల చేత కమీషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సరస్వతి సుధాకర్, మెప్మా టిఎంసి శ్రీకర్, సి ఓ నిజాముద్దీన్, కళాశాల అధ్యాపకులు, డిగ్రీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ గూటికి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మందా జగన్నాథం

**గద్వాల మేజర్‌న్యూస్:** టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మందా జగన్నాథం కాంగ్రెస్ గూటికి చేరునున్నట్లు సమాచారం. ఈ మేరకు చేరికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు సమాచారం.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

### - ఆర్డీఎస్‌కు శాశ్వత పరిష్కారం చేయిస్తా - కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మవద్దండి







**అలంపూర్ మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం రోజు అల్లంపూర్ మండల పరిధిలోని కాషాపురం సింగవరం రెండు గ్రామాలు రేలంపాడు సుల్తానాపురం జిల్లెలుపాడు గొందిమల్ల గ్రామాలలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయయుడి ఎన్నికల ప్రచారంలో చల్ల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ లో ఉన్న ఆర్డీఎస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయిస్తానని ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీరు పారించే విధంగా కృషి చేస్తానని అన్నారు. తుమ్మిళ్ల ప్రాజెక్టు నుండి మల్లమ్మ కుంట వల్లూరు జూలకల్ రిజర్వాయర్లను ఎన్నికలు అయిపోయిన తర్వాత ఈ మూడు రిజర్వాయర్లను పూర్తి చేయిస్తానని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి కుంటూ పడిందని పూర్తిగా గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని అన్నారు. పేద ప్రజల కొరకు రైతు బీమా రైతు ఇన్సూరెన్స్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. సీఎం కేసీఆర్ అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయయుడిని నిలబెట్టడం జరిగిందని విజయుడు గెలుపు కొరకు గ్రామాలలో ప్రతి కార్యకర్త ఒక సైనికున్నిల పనిచేసి విజయుడు గెలుపు కొరకు కృషి చేయాలని ఓటర్లకు కార్యకర్తలకు చల్ల వెంకట్రాంరెడ్డి సూచించారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్న నా దృష్టికి తెచ్చిన యెడల వాటిని పరిష్కరించే దిశగా తీసుకువెళ్తానని ఓటర్లకు సూచించారు. అల్లంపూర్ లోని అంబేద్కర్ కాలనీ నుండి యువత పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆయన సమక్షంలో చేరారు. కొంతమంది నాయకులు కల్లబొల్లి మాటలు చెపుతారని అలాంటి వారి మాటలు నమ్మకుండా బి ఆర్ ఎస్ అభ్యర్థి విజయయుడి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాజన్న వెంకటనారాయణ రెడ్డి రఘు రేలంపాడు సర్దార్ రుక్కుమ్మద్దీన్ ఇంతియాజ్ అలీ మురళీధర్ గౌడ్ గుందిమల్ల సర్పంచ్ వసుంధర పెద్దారెడ్డి తదితరులు ఉన్నారు.

# భూకబ్జాల కోరులను భూస్థాపితం చేద్దాం..

### - వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ పరిధితో పాటు పలు నియోజకవర్గాలలో భూకబ్జాలకు పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను భూస్థాపితం చేసే రోజు వచ్చిందని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెబ్బేరు మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు పెబ్బేరు మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, మంగళహారతుల మధ్య మహిళలు ఆయనతోపాటు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. మొదటగా పెబ్బేరు శివారు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఇంటింటి ప్రచారం చేపట్టిన కార్యకర్తలు నాయకులు, మహిళలు కర్రెమ్మ గుడికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు స్థానికంగా ఉండే నాయకులపై నమ్మకం లేకనే సొంత ఇంటి తన అనుచరులకు మాత్రమే బాధ్యతలు ఇచ్చామన్నారు. గౌరవించని చోట ఉండడం కంటే గౌరవింపబడే చోటికి రావాలని బీఆర్ ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. పెబ్బేరు పట్టణంలో ఎంతో విలువైన సంతను ఆక్రమించి కబ్జా చేసుకున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వేణుగోపాలస్వామి పేరా ఉన్న సంతస్థలాన్ని సెంటు భూమితో సహా తిరిగి తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.రోడ్డు వైండింగ్ లో ఇండ్లను కోల్పోయిన, వ్యాపార సముదాలను కోల్పోయిన ప్రతి ఒక్కరికి అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వీళ్ళందర్నీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అధికారంలో కి రాగానే అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళా సంఘం సభ్యురాలికి రూ : 2500 ల ఆర్థిక సహాయంతో పాటు ప్రతి ఇంటికి రూ: 500 లకే సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు.అదే విధంగా రైతు భరోసా పేరిట ప్రతి ఏటా పంట సహాయంగా ప్రతి రైతుకు రూ: 15వేల ఆర్థిక సహాయంతో పాటు, కౌలు రైతులకు రూ: 12 వేల ను అందిస్తామని ఆయన చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఒక్క ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఎస్సీ,ఎస్టీలకు ఇంటి స్థలంతో పాటు ఆరు లక్షలు ఇతరులకు ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. యువ వికాసం ద్వారా చదువుకునే విద్యార్థులకు విద్యా భరోసా కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. చేయూత ద్వారా ప్రతి ఇంటికిలో అర్హులైన అందరికీ నాలుగు వేల పింఛను అందిస్తామన్నారు.విద్యార్థులకు, మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు అందరికీ అందుబాటులో కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,సీపీఐ పార్టీ నాయకులు జగదీష్ శాంతి మూర్తి, నాయకులు రాజశేఖర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏదుల రిజర్వాయర్ మరియు ఏదుల పంప్ హౌస్ పనుల సమీక్ష



**గోపాలపేట మేజర్ న్యూస్ :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో బాగంగా నిర్మిస్తున్న ఏదుల రిజర్వాయర్ మరియు ఏదుల పంప్ హౌస్ పనులను నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ సమీక్ష నిర్వహించారు. ఈ నేలాకరు వరకు నాటికి ఏదుల పంపులను డ్రై రన్ చేయాలనీ ఆదేశించటం జరిగింది. ఏదుల రిజర్వాయర్ 12 వ కిలో మీటర్ దగ్గర నిర్మిస్తున్న ఆఫ్ టేక్ స్లూస్ (తూము) పనులను పర్యవేక్షించారు, ఈ తూము ద్వారా వనపర్తి మరియు దేవరకద్ర నియోజక వర్గాల యందలి దాదాపు 40 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. గతం లో కల్వకుర్తి ప్రాజెక్ట్ ను ప్రతిపాదించినప్పుడు కేవలం నాలుగు పంపు లను మాత్రమే ప్రతిపాదించి 2,50,000 ఎకరాలకు మాత్రమే సాగు నీరు ప్రతిపాదించారు. దానికి అనుగుణం గ మూడు లక్షలకు మాత్రమే సరిపోయేటట్టు కాలువలను తవ్వారు. కాని కల్వకుర్తి ప్రాజెక్ట్ కింద దాదాపు 5 లక్షల వరకు సాగు కు ఆయకట్టు ఉండటం, తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డ తర్వాత కల్వకుర్తి ప్రాజెక్ట్ పరిధిలో కొత్తగా ఆయకట్టు చేరటం తో దాదాపు 2 లక్షల ఎకరాలకు సాగు నీరు తక్కువగా ఉంది. భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏదుల రిజర్వాయర్ కింద 40 వేల ఎకరాలు, వట్టెం కింద దాదాపు ఒక లక్ష 50 వేల ఎకరాలకు సాగు నీరు ఇంచేందుకు తూము ల ను ఏర్పాటు చేయటం జరుగుతుంది. దీనికి తగ్గట్టు గానే తూము ల నిర్మాణం పూర్తి దశ లో ఉంది. ఏదుల పంపులను ప్రారంభించే నాటికి ఆఫ్ టేక్ స్లూస్ (తూము) పనులను పూర్తి చేయాలనీ శాఖ సి.ఇ హమీద్ ఖాన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ సి.ఇ హమీద్ ఖాన్ తో పాటు ఎస్.ఇ విజయ భాస్కర్ రెడ్డి , డి.ఇ.ఇ లు సత్యనారాయణ గౌడ్, విజయ లక్ష్మి మరియు లక్ష్మన్ నాయక్ లు పాల్గొన్నారు.